2

# దేవుని గురించిన మన నమ్మకాలకు ఒక వాక్య భాగాన్ని అన్వయించడం ఎలా

## (భాగం 2)

*ప్రారంభమునకు: అనేకమంది దేవుడు, పరిశుద్ధాత్మ, యేసు, సంఘం, రక్షణ మరియు ఇతర అంశాలను గురించిన వాక్య సిద్ధాంతాలను అనుసరించాలనుకుంటారు. ఇందుకు ఆగమవాద శాస్త్ర విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. లేఖనములను వ్యాఖ్యానించునప్పుడు సులభంగా అర్థమయ్యే వాక్యమునుపయోగించి కష్టతర వాక్యములు అర్థంచేసుకునే ప్రయత్నం చేయవచ్చు.*

క్రైస్తవులు ఏం నమ్మాలి? లేఖనాల దైవప్రేరేపణను నమ్మువారికి సమాధానమేమంటే, “మనం వాక్యం ఏం చెబితే అదే నమ్మాలి.” అయితే ఈ సమాధానంలోని సౌలభ్యత తప్పుదారి పట్టించవచ్చు. బైబిలును నమ్మే అనేకమంది వాక్యం బోధిస్తున్న దానిని నమ్మాలని చెప్తుంటారు. అయితే అది బోధిస్తున్న విషయంపై విభేదిస్తారు. వాక్య బోధనను మనం నమ్మునట్లు దాన్ని మనం ఎలా తెలుసుకోగలం?

ఈ పాఠం మరియు ముందటి పాఠం ఈ ప్రశ్నకు సమాధానాన్ని యిస్తాయి. మన నమ్మకానికి వాక్యాన్ని ఎలా అన్వయించాలన్న విషయాన్ని ఇవి చెప్తాయి. ప్రతి ఒక్కరికి దేవుని గురించి మరియు ఆయన మనతో, లోకంలో వ్యవహరించే విధానం గురించిన నమ్మకాల “వేదాంతం” ఉంటుంది. మన వేదాంతం దేవుని వాక్యానుసారంగా ఉండాలి. విభిన్న వాక్య అంశాలమీద, వాక్యం ఏం చేస్తుందో చూడడాన్ని ఇక్కడ “వేదాంత వ్యాఖ్యానం” అని పిలుస్తున్నాము.

వాక్యం ఏమని బోధిస్తుంది, తద్వారా మనం ఏం నమ్మాలి అన్న విషయాన్ని వ్యాఖ్యాన కర్తలముగా మనం ఎలా నేర్చుకోగలం? విభిన్న వాక్య అంశాలమీద మనం ఎలా స్థిరమైన ముక్తాయింపునకు రావలెనన్న విషయమై మునుపటి పాఠంలో నాల్గింట రెండు సూచనలను చూశాము. మొదటిది, “ఒక అంశంపై స్పష్టమైన అర్థం మరియు అన్వయింపు ఉన్న వాక్య భాగములకొరకు చూడడం” కాగా, రెండవది, “ఒక అంశంపై లేఖనాలలోని వేదాంత అంతర్భావం చూడడం.” ఇక్కడ మిగతా రెండు సూచనలను చూద్దాము.

### ఒక అంశంపై వాక్యం బోధిస్తున్న అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవడం

వాక్య వ్యాఖ్యానంలో సరైన ముక్తాయింపునకు రావడంలోగల మూడవ ఆవశ్యకత ఒక నిర్దిష్ట అంశంపై వాక్యం బోధిస్తున్న అన్ని విషయాలను పరిగణించడం. ఉదాహరణకు, దేవుని గురించి బైబిలు ఏం బోధిస్తుందో తెలుసుకోవాలంటే, దేవుని గురించి వాక్యం చెపుతున్న

అన్ని విషయాలను పరిశీలించాలి. *మనం చదవిన దాన్ని బట్టి దేవున్ని గురించిన వివరణను రూపొందించాలి. అదే మనం దేవుని గురించి నమ్ముతున్న విషయం.* ఈ విధానంలో అంతర్లీనంగా స్పష్టమవుతున్న విషయేమంటే, వాక్య బోధన అంతయూ పొందికయైనది. అంటే, వాక్యం బోధిస్తున్న విషయాలన్నీ పొందికగా క్రమబద్ధ వేదాంతమును[1] అందిస్తున్నాయి. ఒకవేళ వాక్య బోధనలు పరస్పర విరుద్ధంగా ఉంటే వాక్యాన్ని నమ్మేవారముగా మనం మరింత సమాచారాన్ని పరిశోధించి పరిశీలిస్తే ఆ విరుద్ధార్థములు తొలగిపోతాయి.

**"ఆగమనాత్మక పద్ధతి"**

ఈ విధానాన్ని వాక్య అధ్యయన "ఆగమనాత్మక పద్ధతి"[2] అంటారు. "ఆగమనాత్మక" అంటే నిర్దిష్ట సందర్భాలనుండి ఒక నియమం నిమిత్తం తర్కించడము. దేన్నైయినా ఎత్తునుండి వదిలినప్పుడు అది క్రిందపడిపోతుంది. ఒకరు పరిశీలిస్తే, ఆ భావనకు అతడు రావడానికి అనేక వస్తువులను క్రిందకు వదలి. అనేక సందర్భాలను తరచి చెప్పియుండవచ్చు. అలావచ్చిందే గురుత్వాకర్షణ సిద్ధాంతం. ఈ తరహా తర్కమును అనగా అనేక సందర్భాలనుండి ("వస్తువులను వదలడం") ఒక నియమం ("గురుత్వాకర్షణ సిద్ధాంతం") నిమిత్తం తర్కించడమును ఆగమనాత్మక పద్ధతి అంటారు. ఇది మనుష్యులనుండి సహజంగా కలిగిన పద్ధతి.[3]

"ఆగమన తర్కము" వైజ్ఞానిక పరిశోధనలకూ మూలము. ఒక వ్యక్తి శాస్త్ర లేదా సాంకేతిక రంగంతో ఒక సమస్యను ఎదుర్కొంటే, దాని నిమిత్తం తనకు తెలిపిన సత్యాలను అన్నిటిని కూర్చి, సాధ్యమయ్యే పరిష్కారాలను ఆలోచించి వాటిలోనుంచి దాన్ని ఎన్నుకుని దాన్ని ప్రయోగాత్మకంగా పరిష్కరిస్తాడు. అలాగే ఒక స్థిర అభిప్రాయానికి రావడానికి నిర్దిష్ట సందర్భాలను (తెలిసిన సత్యాలు) ఉపయోగించవచ్చు. ఇది సార్వత్రిక సత్యంగా ఉంటుంది. అదేవిధంగా ఒక బైబిలు ప్రశ్న లేదా వాక్య అంశమును గురించి తెలిసిన అన్ని వాక్యాదార విషయాలను క్రోడీకరించి, వాటిని సమకూర్చి మంచి ముగింపునకు రావడం అన్నది వాక్య అధ్యయన "వైజ్ఞానిక పద్ధతి" గా పిలువబడుతుంది.

తార్కిక మరియు వైజ్ఞానిక పదాల్లోని "ఆగమన తర్క" పద్ధతి కొన్ని విషయాల్లో దీనికి అపఖ్యాతి తెచ్చింది. కొంతమంది తమ అభిప్రాయాన్ని బలపరచేందుకు వాక్య పదపట్టికనుపయోగించి ఆయా అంశాల నేపథ్యాన్ని గమనించకుండా ప్రసంగం చేస్తుంటారు. నిజానికి ఈ సమస్య ఉంది. ఈ పాఠంలో దీన్ని తరువాత చూద్దాము మరికొంతమంది "తర్కమును" వాక్యానికి ఆపాదించి దాని స్థాయిని తగ్గిస్తుంటారు లేదా వారు వాక్యాన్ని ఒక చరిత్ర గ్రంథం, విజ్ఞాన గ్రంథం లేదా నియమాల పట్టిక వలె దీన్ని పరిశోధిస్తుంటారు.

ఈ విషయమై మనం మూడు విధాలుగా స్పందించవచ్చు: (1) బైబిలు అనేది శాస్త్ర లేదా చరిత్ర గ్రంథం కాదని మనం అంగీకరిస్తున్నాము. ఇది దేవుని వాక్యం. ఇది "సజీవమైనదై, బలముగలదై" (హెబ్రీయులకు 4:12) "మంచి మనసుతో" (లూకా 8:15) దాన్ని గ్రహించువారిమీద దాని ప్రభావం ఉంటుంది. (2) బైబిలు అనేది మానవ భాషలో మానవ మనసులకు అందించబడినది. దీన్ని అర్థం చేసుకొనుటకు మనం శాస్త్ర, చరిత్ర గ్రంథాలకు అనుసరించిన విధానాన్ని అనుసరించాలి (మనం బయటి పుస్తకాలను చదువునప్పుడు ఉన్న భావము కంటే బైబిలును చదువునప్పుడు ఉన్న భావనలు వేరుగా ఉన్నాగాని) కాబట్టి ఇతర పుస్తకాల విషయంలో స్థిర అభిప్రాయమునకు రావడానికి మనం

ఏ తార్కిక పద్ధతిని అనుసరిస్తామో, బైబిలు విషయంలో, వాక్య అంశాల విషయంలోనూ స్థిర అభిప్రాయమునకు రావడానికి మనం అదే పద్ధతులను ఉపయోగించాలి. (3) ఆగమన పద్ధతికి వ్యతిరేకంగా వాదించువారు స్థిరంగా తమ పని చేయలేరు. ఆగమన పద్ధతుల ద్వారానే తమ స్థిర అభిప్రాయమునకు వస్తారు. తార్కిక పద్ధతికి వ్యతిరేకంగా తార్కిక పద్ధతిలోనే వాదిస్తుంటారు.

ఈ పద్ధతిని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకునేందుకు, ఒక వాక్య అంశంపై దేవుని సత్యాన్ని కనుగునేందుకు ఈ క్రింది ఎనిమిది మెట్లను చూద్దాము.

**"ఆగమన పద్ధతిని" – ఉపయోగించేందుకు ఒక ఉదాహరణ: బాప్తిస్మం**

ఈ ఎనిమిది పద్ధతులు బాప్తిస్మమనే అంశమునకు ఎలా వర్తిస్తాయో ఉదాహరణగా చూద్దాం.

*1వ మెట్టు:* బాప్తిస్మ విషయంలో, వాక్య పదపట్టిక లేక మరో అధ్యయన పద్ధతిని ఉపయోగించి, "బాప్తిస్మం" యొక్క గ్రీకు పదం ఏదోఒక రూపంలో బైబిలులో 118 సార్లు కనబడుతుంది (KJV).[4] ఇందులో, ఈ పదం 14 సార్లు "బాప్తిస్మ మిచ్చు" యోహానుకు చెప్పడానికి చెప్పబడింది. అలాగే 5 సార్లు "కడుగబడుట" అను అర్థంలో వాడబడింది. ఇది దీనికి సంబంధించినది కాదు. అది మనకు తెలుసు, కాబట్టి బాప్తిస్మము అంశ విషయంలో దాని సంబంధిత వాక్యభాగములు 99 ఉన్నాయి అని చెప్పవచ్చు.

మన అధ్యయనంలో ఈ పదాన్నుపయోగించు వాక్య భాగములతోపాటు ఈ అంశంపై వివరించు ఇతర వాక్యభాగములను మనం చూడవచ్చు. ఉదాహరణకు, మనం "దేవుని ప్రేమ" అను అంశాన్ని అధ్యయనం చేస్తుంటే, లూకా 15లోని ఉపమానములను కూడా చూడవలసియుంటుంది. అందులో ఆ పదం కనబడకపోయినా, అందులో అది వివరించ బడింది. ఇటువంటి వాక్య భాగములను చూపెందుకు, మనకు ఇతర మూలాలనుండి సహాయం అవసరానికి: బైబిలు అంశముల గ్రంథం, వ్యాఖ్యానం, రెఫరన్సు బైబిలు, లేదా ఒక అంశంపై సంబంధిత పుస్తకం (*ట్రూత్ ఫర్ టుడే* వారి పుస్తకం వంటివి). బాప్తిస్మం విషయంలో "బాప్తిస్మ" పదాన్నుపయోగించిన వాక్యభాగములు కూడా ఉపయుక్తమైనవి. కొన్ని నీటిమూలముగా "తిరిగి జన్మించడం" (యోహాను 3:3, 5) మరియు "వాక్యముతో ఉదకస్నానము చేత" (ఎఫెసీయులకు 5:26) అనునవి కొన్ని.

*2వ మెట్టు:* దేవుని గురించి మనం నేర్చుకోవాలనుకుంటే, బైబిలు ఆ అంశ విషయమై మన జీవితకాలమంతటిని వెచ్చించినా నేర్చుకోలేని విస్తారమైన విషయాలు చెప్తుంది. కాబట్టి మనం దేవుని గురించి నేర్చుకోవాలనుకుంటే, మన అధ్యాయాన్ని ఆయన గుణగణాల్లో ఒకటి లేదా రెంటింటికి పరిమితం చేయాలి. (ఉదాహరణకు, దేవుని ప్రేమ లేదా, ఆయన మంచితనం, దయాళుత్వం [రోమీయులకు 11:22; KJV].) క్రైస్తవులుగా దేవుని స్వభావాన్ని గురించి నేర్చుకోవడానికి మనం మన జీవత కాలాన్ని వెచ్చించాలి.

బాప్తిస్మ విషయంలో, దాని సంబంధిత వాక్యభాగములన్నిటిని మనం కూర్చిన తరువాత, "బాప్తిస్మం" విషయంలో ఒక ప్రశ్న నిమిత్తము మన అధ్యయాన్నే కుదించాలి. *మన ఉదాహరణ విషయమై బాప్తిస్మ ఉద్దేశాన్ని ప్రశ్నించుదాము. ప్రజలు ఎందుకు బాప్తిస్మం పొందాలి?*

*3వ మెట్టు:* ఒక వాక్య అంశం విషయమై దాని సంబంధిత వాక్యభాగములన్నియూ

చెప్తున్న దాన్ని బట్టి ఆగమన విధానం ద్వారా స్థిరాభిప్రాయమునకు రావచ్చని చెప్తుండగా, నిజంగానే ఈ పద్ధతిని ఉపయోగించి ఆ అంశ సంబంధిత వాక్య భాగము ఆధారంగా స్థిరాభిప్రాయమునకు రావచ్చును. ఉదాహరణకు, "రక్షింపబడుటకు నేనేం చేయాలి?" అన్నది మన ప్రశ్న అయితే, దీనికి పాత నిబంధన ఆజ్ఞలు సంబంధితమైనవి కావు. ఎందుకంటే, మనమిప్పుడు పాత నిబంధన క్రింద జీవించియుండలేదు.

బాప్తిస్మ విషయంలో, క్రొత్త నిబంధన పరిశుద్ధాత్మ బాప్తిస్మం (అపొస్తలుల కార్యములు 1:5), అగ్నితో బాప్తిస్మం (మత్తయి 3:11), శ్రమల బాప్తిస్మము (మార్కు 10:38, 39) గురించి చెప్తుంది. ఈ వాక్యభాగములన్నియూ ప్రాముఖ్యమైనవే అయినా, మహా ఆజ్ఞ బాప్తిస్మం విషయానికి ఇవి సంబందించినవి కావు. అంతేగాకుండా మన అధ్యయనాన్ని కుదించుటకు, బాప్తిస్మ విధానం (ఎలా బాప్తిస్మం ఇవ్వాలా) లేదా బాప్తిస్మ అర్హులు (ఎవరు బాప్తిస్మం పొందాలి?) అన్నది మన అధ్యయన ప్రశ్నకు సంబందించినది కాదు.

బాప్తిస్మ ఉద్దేశమునకు సంబంధించి ఏ లేఖన భాగాలు సంబంధింతముగా ఉన్నాయి?[5] ఇంకనూ ఇతరమైనవి ఉన్నాయిగాని. ఈ క్రింద ఇయ్యబడినవి దానికి ప్రత్యక్ష సంబంధింతములు: ఈ క్రింద ఇయ్యబడినవి దానికి ప్రత్యక్ష సంబంధింతములు:

> "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును" (మార్కు 16:16ఎ).[6]

> మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (అపొస్తలుల కార్యములు 2:38).

> అందుకు ఫిలిప్పు ... అతనికి సువార్త ప్రకటించెను. వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు – ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంక మేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలో దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను (అపొస్తలుల కార్యములు 8:35–38).[7]

> యేసు క్రీస్తు నామమందు వారు (కొర్నేలీ, ఇంటివారు) బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను (అపొస్తలుల కార్యములు 10:48ఎ).

> వారిని (పౌలు, సీలలు) వెలుపలికి తీసుకొని వచ్చి – అయ్యలారా రక్షణపొందుటకు నేనేమి చేయవలెననెను. అందుకు వారు – ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంటనున్నవారికందికిని దేవుని వాక్యము బోధించిరి. రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసుకువచ్చి, వారి గాయములు కడిగెను; వెంటనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి. మరియు అతడు వారిని ఇంటికి తోడుకొనివచ్చి భోజనము పెట్టి, దేవునియందు విశ్వాసముంచినవాడై తన ఇంటివారందరితో కూడ ఆనందించెను (అపొస్తలుల కార్యములు 16:30బి–34).

> "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుమని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 22:16).

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు

లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి (రోమీయులకు 6:3, 4).

యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు (గలతీయులకు 3:26, 27).

మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడా లేచితిరి (కొలొస్సయులకు 2:12).

దానికి (జలప్రళయ సమయములో కొద్దిమంది నీటిద్వారా రక్షింపబడడం) సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని, యేసు క్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే (1 పేతురు 3:21).

*4వ మెట్టు:* వాక్య లేఖనములను గురించి ఇంతకు ముందటి రెండు భాగములలోని సూచనలను గురించి ఒక వాక్యం మొదటి పాఠకులకు ఎలాంటి అర్థానిస్తుందో సరియైన ముక్తాయింపునకు రావచ్చు. అన్వయింపునకు ముందు వివరణ ఉండాలి. ఒక వాక్యభాగాన్ని దాని స్వంత నేపథ్యంలో గ్రహించిన తరువాత మనం సమాధానమివ్వడానికి ప్రయత్నిస్తున్న ప్రశ్నకు ఇది సంబంధించి లేదని గ్రహిస్తాము.

ఈ విధానంలో విఫలమవడం ద్వారా ఈ తరహా వాక్య అధ్యయన పద్ధతిని అపార్థం చేసుకోవచ్చు. మనం చూస్తున్న పదం వాక్యభాగంలో ఉంది కదా అని, వాటినన్నిటిని కలిపి నేపథ్యములను చూడకుండా అతకడం వలన అది అపార్థమునకు దారి తీస్తుంది.

పైన ఇయ్యబడిన వాక్య భాగములు బాప్తిస్మం యొక్క ఉద్దేశమునకు సంబంధించినది. ఎందుకంటే, అది ప్రజలు ఎందుకు బాప్తిస్మం పొందాలనుకున్నారు? వారి కారణాలు ఏమిటన్న విషయాలను వెల్లడిస్తుంది. ఇందులోని వాక్యం స్పష్టంగా చెప్తున్న దానికంటే, మరోవిధంగా చెప్పేందుకు ఇందులోని ఏ వాక్యంలోనూ వ్యాఖ్యాన సమస్యలేదు.

*5వ మెట్టు:* ఇక్కడ వాక్యభాగాలు చెప్తున్న విషయాన్ని సారాంశం చేసి ఒక వ్యాఖ్యగా చూడవచ్చు. బాప్తిస్మం గురించిన వాక్యభాగాలను చూచినప్పుడు మనం ఈ విషయాలను గ్రహించవచ్చు: (1) రక్షణ ముందు బాప్తిస్మం ఉంటుంది (మార్కు 16:16). (2) పాపక్షమాపణకు బాప్తిస్మం అవసరం (అపొస్తలుల కార్యములు 2:38). (3) క్రీస్తు ప్రకటన ఫలితం, బాప్తిస్మం (అపొస్తలుల కార్యములు 2:35–38). (4) బాప్తిస్మం పొందడం ఒక ఆజ్ఞ (అపొస్తలుల కార్యములు 10:38). (5) విశ్వాసాన్ని బాప్తిస్మం వెంబడిస్తుంది దాన్నిబట్టి సంతోషం కులుగుతుంది (అపొస్తలుల కార్యములు 16:30–34). (6) పాపములను కడిగి వేయుటకు బాప్తిస్మం అవసరం (అపొస్తలుల కార్యములు 22:16). (7) బాప్తిస్మం నూతన జీవితమును యిస్తుంది (రోమీయులకు 6:3, 4; కొలొస్సయులకు 2:12–15). (8) బాప్తిస్మం క్రీస్తులో పొందుతాము (రోమీయులకు 6:3; గతీయులకు 3:26, 27). (9) ప్రజలు బాప్తిస్మం పొందినప్పుడు వారు దేవుని పిల్లలవుతారు (గలతీయులకు 3:26, 27). (10) జలప్రళయం

కొందరిని రక్షించినట్లు బాప్తిస్మం కొందరిని రక్షిస్తుంది (1 పేతురు 3:19–21).

బాప్తిస్మం యొక్క ఉద్దేశమును గురించి సరియైన సారాంశమును యిలా ఇయ్యవచ్చు. "రక్షించబడుటకు బాప్తిస్మం అవసరం, నీళ్లలో ముంచి తియ్యబడిన వారు రక్షించబడడం" దీని ఉద్దేశం. అయితే రక్షణను ప్రభావితం చేసేది నీరు కాదు (1 పేతురు 3:21); అది క్రీస్తు రక్తము చేత, దేవుని కృప వలన పాపమును కడిగివేయబడడం, లేదా పౌలు చెప్పిన విధంగా, "దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా" బాప్తిస్మం నూతన జీవితమును యిచ్చును (కొలొస్సయులకు 2:12). ఈ వాక్య భాగములన్నిటిని బట్టి భాధ్యతాయుత క్రైస్తవుడు బాప్తిస్మం పొందకుండా ఈనాడు రక్షింపబడలేడు.

*6వ మెట్టు:* మనం తీసుకువచ్చిన స్థిరాభిప్రాయాన్ని అదే అంశంపై అదే లేఖనాలనుపయోగించి ఇతరులు తీసుకువచ్చిన స్థిరభిప్రాయులతో పోల్చి చూడండి. మన స్థిరాభిప్రాయం ప్రత్యేకంగా భిన్నంగా ఉంటే, మనం సరిగానే చెప్పినట్లు అయితే మనం చెప్పే దాన్ని సమర్థించుకునే విధంగా సిద్ధమవ్వాలి. మరోవైపు, ఒకవేళ కొంతమంది అదే అంశంపై మన స్థిరాభిప్రాయాన్నే వ్యక్తపరచకుంటే మన స్థితిపై మనం పునరాలోచించాలి.

బాప్తిస్మం విషయంలో, మన స్థిరాభిప్రాయాన్ని కొంతమంది ప్రశ్నించవచ్చు. మనం అపొస్తలుల కార్యములు 16:30, 31లో వలె విశ్వాసం చేతనే రక్షింపబడ్డామని వాక్యం చెప్తుందని ఇది మన అభిప్రాయమునకు విరుద్ధమని చెప్పవచ్చు. అయితే, రక్షించబడుటకు మనం ఏదో ఒకటి చేయాలన్న విషయం మనం కృపచేత విశ్వాసం ద్వారా రక్షింపబడుతున్నామన్న విషయముతో విభేదించుట లేదు. మరోవైపు బాప్తిస్మం విషయంలో విశ్వాసం యొక్క అవసరత లేఖనాలలో స్పష్టంగా కనబడుతుంది. అపొస్తలుల కార్యములు 16:31 ("ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ ఇంటివారందరు రక్షింపబడదురు") కూడా బాప్తిస్మపు అవసరతను తగ్గించడం లేదు. జైలు నాయకుడు "నమ్మినవెంటనే బాప్తిస్మంపొందాడు." బాప్తిస్మం తరువాతకూడా అతడు ఆనందించాడు. నిజానికి అతడు బాప్తిస్మం పొందిన తరువాతనే అతడు "నమ్మాడని" చెప్పబడింది. అతడు నమ్మిన తరువాత రక్షింపబడ్డాడా? బాప్తిస్మం పొందకముందే రక్షింపబడ్డాడా? అపొస్తలుల కార్యములు 16 ఈ బోధను సమర్థించుటలేదు. కాబట్టి రక్షింపబడుటకు బాప్తిస్మం అవసరమని ఇందునిమిత్తమై ఇతర వాక్యములను అపార్థం చేసుకోనక్కర్లేదని చూస్తున్నాము.

*7వ మెట్టు:* మన స్థిరాభిప్రాయాన్ని అంగీకరించకముందు, అది లేఖనాలు స్పష్ట వాక్యములతో విభేదించుటలేదు అని రూఢిచేసుకోవాలి. రక్షింపబడుటకు బాప్తిస్మం అవసరం అను స్థిరాభిప్రాయం ఇతర వాక్యములతో విభేదించడంలేదు కాబట్టి మనం ఇతర సాధ్యాలను చూడనక్కర్లేదు.

*8వ మెట్టు:* మన స్థిరాభిప్రాయం ఇతర లేఖనములతో విభేదించడం లేదని రూఢి చేసుకున్న తరువాత, అందుబాటులోనున్న సాక్ష్యాలకు సరిపోయిన తరువాత, దాన్ని నమ్మి, అది దేవునినుండి వచ్చిన సిద్ధాంతముగా బోధించవచ్చు. ఈ దృష్టాంతమును దృష్టిలో ఉంచుకుని, సువార్త ప్రచారకులు, బాప్తిస్మం అనేది పాపములు క్షమింపబడుటకు, రక్షణ నిమిత్తం అవసరం అని బోధించవచ్చు.

**“ఆగమన విధానమును” తప్పుగా ఉపయోగించడం**

ఒక బైబిలు అంశంపై సత్యాన్ని పరిశోధించుటకు “ఆగమన విధానమును” ఉపయోగించునప్పుడు దాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఇందులోని తప్పులు వలన తప్పుడు సిద్ధాంతములు వస్తాయి. ఎలాంటి తప్పులు రావచ్చు?

(1) *సాక్ష్యమును తప్పుగా ఎంచడం.* కొన్నిసార్లు సాక్ష్యాలు తక్కువగా ఉంటాయి. కేవలం రెండు వాక్య భాగములలోనే చెప్పబడిన వాక్య అంశమును గురించి పరిశీలిస్తున్నప్పుడు, ఇరవై వాక్య భాగాలలో చెప్పబడిన బోధన విషయమంత సుళువుగా దాన్ని చెప్పలేం. కేవలం రెండు వాక్యముల మీద ఆధారపడి స్థిరాభిప్రాయం చెప్పడం అనేది రెండు సందర్భాలననుసరించి ఒక రాజ్యంగా నియమావళిని ఏర్పరచడం వంటిది. కాబట్టి, మన స్థిరాభిప్రాయ విషయంలో చాలినన్ని వాక్యాధారాలు లేకపోతే, మన అభిప్రాయమును సిద్ధాంతాలుగా కాక మన వ్యాఖ్యానాలుగా చెప్పాలి.

(2) *అస్పష్ట వాక్యభాగమునుపయోగించి స్థిరాభిప్రాయమునకు రావడం.* కొన్నిసార్లు మనం ఎనుకున్న వాక్యభాగములు అస్పష్టంగా ఉంటాయి. ఒక వాక్యాంశమునకు సంబంధించి ఒక వాక్యము దీనిని గురించి సమీప అభిప్రాయాన్నే యిస్తుంది. కానీ స్థిరాభిప్రాయాన్ని కాదు. అటువంటి వాక్యభాగములనుండి ఒక అంశం నిమిత్తమై అభిప్రాయములకు వస్తే అవి అభిప్రాయంగానే ఉండాలి. అనేక సాధ్యతగల అర్థాలను కలిపి ఒక స్థిరాభిప్రాయం ఇవ్వలేం.

(3) *ఒక పదం ఎల్లప్పుడూ అదే అర్థాన్ని ఇస్తుందనుకోవడం.* వాక్యములలో ఒకే పదం ఉపయోగించబడిందని, అవి ఒక అంశం విషయమై ఒకదానికొకటి సంబంధించియున్నాయని వాటి ఆధారంగా స్థిరాభిప్రాయమునకు రావడం తప్పు. ఒకే పదం విభిన్న నేపథ్యములలో విభిన్న అర్థాలను ఇస్తుంది.

(4) *నేపథ్యమును విస్మరించడం.* నేపథ్యాన్ని అర్థం చేసుకోకుండా కలిపితే అవి అసంబద్ధమైన వాక్యాలను కలపడం జరుగుతుంది.

(5) *ప్రతి రుజువును పరిగణనలోకి తీసుకోకపోవడం.* ఆగమన తర్కములో ఒక లక్షణం ఏమంటే, అది అన్నివేళలా అసంపూర్ణంగా ఉంటుంది. మన స్థిరాభిప్రాయం కొన్ని నిర్దిష్ట ఆధారాల మీదనే ఆధారపడియుంది. కాబట్టి, ఇంకనూ అనేక ఆధారాలుంటే దాని స్థిరాభిప్రాయ రూపు మారే అవకాశం ఉంది. దీన్ని ఆధారం చేసుకుని ఒక వ్యక్తి మన స్థిరాభిప్రాయాన్ని సవాలు చేస్తూ మరలా పరిశోధించగలడు. ఆగమన విధానంలో ఈ సమస్య వాక్య వ్యాఖ్యానంలో అంతగా అన్వయించబడదు. ఎందుకంటే మనం రక్షింపబడుటకు అవసరమైన సత్యాన్ని ఎరిగి యుండేలా దాన్ని వాక్యం స్పష్టంగా తెలియజేస్తుంది. ఇక్కడ మాత్రం వాక్యంలోని స్థిరాభిప్రాయులతో వాటిని సవాలు చేస్తూ ఉండే మరేయితర సందర్భాలుండవు. అయితే, వీటి విషయమై మనము వాక్యములను తప్పుగా చూడవచ్చు. తద్వారా తప్పుడు అభిప్రాయాలను ఏర్పరచుకోవచ్చు. కాబట్టి మనం అంశం విషయమై వాక్యమును తప్పుగా ఎంచామా అని సరిచూసుకోవాలి. అటువంటప్పుడు మన స్థిరాభిప్రాయాలను సరిచేసుకోవాలి.

**సారాంశం**

ఆగమన విధానాన్ని తప్పుగా ఉపయోగించడంలోనూ ఏది కూడా దాని విలువను

తగ్గించడంలేదు. నిజానికి, వాక్య అంశముల పై సంపూర్ణ సత్యాన్ని నేర్చుకొనుటకు, సంబంధిత వాక్యములపై ఆధారపడడం తప్ప మరో మార్గంలేదు. ఈ సూత్రం అన్వయించబడుతుంది: ఏదైన అంశం విషయమై సత్యాన్ని తెలుసుకోవాలంటే, రుజువులన్నిటిని పరిశీలించాలి. న్యాయస్థానంలోని సాక్షులు, "సత్యాన్ని, సంపూర్ణ సత్యాన్ని తెలిపే సత్యం కాక ఇంకేది చెప్పను" అని చెప్తారు.[8] అలాగే వాక్యసత్యమును చెప్పే ప్రతి వ్యక్తికూడా ఇలాంటి ప్రతిజ్ఞనే చేయాలి.

## స్పష్ట వాక్యాలతో అస్పష్ట వాక్యాలను వివరించండి

ఒక విషయంపై వాక్యం చెప్తున్న బోధనంతటిని చూస్తే కొన్ని వాక్యములు ఇతరమైన వాటికంటే సులభంగా ఉన్నట్లు అన్పిస్తుంది. కష్టతర వాక్యములను మనం ఎలా వ్యాఖ్యానించగలం! ఒక అంశంపై వాక్యం ఏం బోధిస్తుందో తెలుసుకునేందుకు ఆధారం, నాల్గవ సూచన ఏమంటే, స్పష్ట వాక్యాన్నుపయోగించి అస్పష్ట వాక్యలను వ్యాఖ్యానించడం. ఈ వాక్యాలు (1) అస్పష్ట వాక్యాల అర్థాన్నిస్తాయి (2) తప్పుడు అర్థాలను తొలగిస్తాయి.

### స్పష్ట వాక్యాలు అస్పష్ట వాక్యాల అర్థాన్ని వివరిస్తాయి

ఒక అంశంపై స్పష్టంగానున్న వాక్యాలు మనకు సందేహంగా, అర్థంకానట్లున్న వాక్యాన్ని వివరిస్తాయి. ఉదాహరణకు, పరలోక రాజ్యంలో ప్రవేశించుటకు ఒక వ్యక్తి "నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించాలి" (యోహను 3:3, 5) అని యేసు చెప్పినప్పుడు, ఆయన ఉద్దేశం ఏమిటి? ఆ అంశంపై మనకు ఇది ఒక్క వాక్యమే ఆధారంగా ఉంటే, మనమూ నీకొదేములాగా మనం సందేహంలోనే ఉండేవారం. ఇది పరిశుద్ధాత్ముని క్రియవలన చెప్పడం కంటే అనుభవించి తిరిగి జన్మించెదమా అని అనుకుందాము. అయితే, యేసు ఉద్దేశాన్ని ఇతర వాక్యములు స్పష్టం చేస్తున్నాయి.

యేసు ఆరోహణమునకు ముందు బాప్తిస్మం పొంది రక్షింపబడవలెనని తన శిష్యులకు ఆజ్ఞాపించినప్పుడు, "నీటికి" మన రక్షణకు సంబంధం ఉందని ఆయన సూచించారు (మత్తయి 28:18-20; మార్కు 16:15, 16). ఆయన అపొస్తలులు, అధికారముతో ప్రకటిస్తూ రక్షింపబడుటకు నీటి ద్వారా బాప్తిస్మం పొందడం అవసరం అని తేల్చారు. అలాగే బాప్తిస్మం పొందినవారు పరిశుద్ధాత్మను పొందుతారని కూడ చెప్పారు (అపొస్తలుల కార్యములు 2:38). "క్రీస్తునందున్న వాడు" (క్రైస్తవుడు) నూతనసృష్టి (తిరిగి జన్మించడం) అని చెప్పినప్పుడు వారు మరలా జన్మించుతారనే గూఢార్థంగా చెప్పాడు (2 కొరింథీయులకు 5:17). "అలాగే మీరు ... శాశ్వత జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడినవారు" (1 పేతురు 1:22, 23) అని పేతురు చెప్తున్నాడు. పౌలు ప్రకారం, మనం బాప్తిస్మం పొందినప్పుడు మనం "నూతన జీవము" (రోమీయులకు 6:4) పొందుతాం.

తరువాత, తిరిగి జీవించడం గురించి నిబంధన ఏం చెప్తుంది?

యోహాను 3:3, 5 - రక్షింపబడుటకు, మనం నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించాలి.
మార్కు 16:15, 16 - రక్షింపబడుటకు నీటి బాప్తిస్మం అవసరం.
అపొస్తలుల కార్యములు 2:38 - రక్షింపబడుటకు, పరిశుద్ధాత్మను పొందుటకు

(నీటి) బాప్తిస్మం అవసరం అని అపొస్తలులు బోధించారు.

2 కొరింథీయులకు 5:17 – మరల జన్మించిన క్రైస్తవులు నూతన జీవితమును అనుభవిస్తారు.

1 పేతురు 1:22, 23 – దేవుని వాక్యమునకు లోబడినప్పుడు క్రైస్తవులుగా మరల జన్మిస్తారు.

రోమీయులకు 6:4 – బాప్తిస్మం పొందినప్పుడు క్రైస్తవులు నూతన జీవమును పొందుతారు.[9]

కాబట్టి మన స్థిరాభిప్రాయం ఇది: ఈ వాక్యములననుసరించి మనం దేవుని వాక్యమునకు విధేయలమై వాక్యానుసారముగా బాప్తిస్మం పొందినప్పుడు, మనం తిరిగి జన్మించుతాము. యోహాను 3:3, 5 ననుసరించి మిగతా వాక్యములో ఒక వ్యక్తి "తిరిగి జన్మించుటకు" ఏం అవసరమో చెప్తున్నాయి.

**అస్పష్ట వాక్యముల్లోని తప్పుడు అర్థములను స్పష్ట వాక్యములు తొలగిస్తాయి**

అస్పష్ట వాక్యముల్లోని బోధను స్పష్టపర్చడమే గాకుండా, అందులోని తప్పుడు అర్థాలను తప్పుడు వ్యాఖ్యానాలను స్పష్ట వాక్యములు తొలగిస్తాయి. ఇది ఈ మూడు ఉదాహరణలలో వివరించబడింది.

1. *మార్కు 2:23–28లో, యేసు సబ్బాతు విధిని అతిక్రమించాడా?* విశ్రాంతి దినాన యేసు శిష్యులు వెన్నులు త్రుంచుతున్నారని పరిసయ్యులు యేసును విమర్శించారు, "చూడుము, విశ్రాంతి దినమున చేయకూడనిది వారేల చేయుచున్నారని" వారు ప్రశ్నించారు (మార్కు 2:24). అందుకాయన ఇచ్చిన సమాధానం, శిష్యులు విశ్రాంతి దినమును అతిక్రమిస్తున్నారన్న విషయాన్ని కాదనడంలేదు. ఆయన గాని, ఆయన శిష్యులు గాని సబ్బాతు విధిని అతిక్రమిస్తున్నారా? అనేక కారణాల రీత్యా దీని సమాధానం నకారాత్మకంగానే కనబడుతుంది: (1) శిష్యులు చేసిన దాన్ని నిర్దిష్టంగా ధర్మశాస్త్రం నిషేధించడంలేదు. యూదా సంప్రదాయాలు దాన్ని నిషేధిస్తున్నాయి. అవి మనుష్య కల్పితం గాని, దేవునివి కాదు. (2) పరిసయ్యులు ఆరోపించారు. వారి మాటలను ప్రశ్నించకుండా తీసుకోకూడదు.

అంతేగాకుండా, యేసు మోషే ధర్మశాస్త్రమును అతిక్రమించలేదని వాక్యం మరో చోట చెప్తుంది. ఆయన "ధర్మశాస్త్రం క్రింద" జన్మించాడు (గలతీయులకు 4:4) అందుకాయన దానికి విధేయుడు. అలాగే ఆయన పాపంలేకుండగా ఉన్నాడు అని చదువుతున్నాము (హెబ్రీయులకు 4:15). ఆయన ధర్మవిధులను అతిక్రమిస్తే ఆయన పాపం చేసినవాడవుతాడు. మార్కు 2:23–28లోని సంఘటనలో యేసు ధర్మశాస్త్రమును అతిక్రమించలేదని వాక్యంలో మరోచోట స్పష్టంగా కనబడుతుంది.

2. *ప్రకటన 20లో చెప్పబడిన ముందే వెయ్యేళ్ళ పరిపాలన అనేది వాక్యానుసారమైనదేనా?* ఇది ప్రకటన 20లో చెప్పబడిన "వెయ్యేళ్ళ కాలం" గురించిన వ్యాఖ్యానం. ఇది క్రీస్తు వెయ్యేళ్ళ కాలం ముందే వస్తుందని బోధిస్తుంది. ఇందులోని సిద్ధాంతములు అంత్యదినాల విషయమైన లేఖనాలను చూసినప్పుడు ఇవి ప్రశ్నార్థకంగా ఉంటాయి. అయితే ఇందులోని పెద్ద సమస్య ఏమంటే, ఈ సిద్ధాంతం స్పష్టవాక్య బోధనతో విభేదించడం. (1) ఈ వెయ్యేళ్ళపాలన

అనేది యేసు భూమిమీద పరిపాలించడం గురించి చెప్తుంది.కానీ, “నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు” అని యేసు అన్నారు (యోహాను 18:36). (2) దీని ప్రకారం, పాత నిబంధనలోని ప్రవచింపబడిన రాజ్యము ఇప్పటికీ భవిష్యత్తుకు సంబంధించినదని, యేసు మరలా వచ్చినప్పుడు, యెరూషలేములో ఆయన తన సింహాసనమును ప్రతిష్టిస్తాడని, అక్కడినుండి ఆయన వెయ్యేళ్ళపాటు పరిపాలిస్తాడని చెప్తుంది. అయితే, మొదటి శతాబ్దంలోనే దేవుని రాజ్యం వచ్చేయుందని క్రొత్త నిబంధన స్పష్టంగా చెప్తుంది (కొలొస్సయులకు 1:13, 14). (3) సంఘం అనేది దేవుని ప్రణాళికలో తరువాత చేర్చబడినదని వీరు నమ్ముతారు. ఎందుకంటే, యూదులు యేసును ఈ లోక రాజుగా అంగీకరించ లేదు. ఇందుకు భిన్నంగా, సంఘం అనేది దేవుని ఆది ప్రణాళిలోనే ఉందని వాక్యం చెప్తుంది (ఎఫెసీయులకు 3:9–11).

వీటన్నిటిని బట్టి, “ముందే వెయ్యేళ్ళపాలనలోని” అసలు సమస్య ఏమంటే ఇది స్పష్టమైనవిగాక, అస్పష్ట వాక్యము ఆధారంతో ఏర్పరచబడిన మత విశ్వాసం అని మనం చెప్పవచ్చు. దీని సిద్ధాంతములు అనేక కష్టతర వాక్యములనుండి వచ్చాయి. తరువాత వీటిని ఉపయోగించి స్పష్టమైన వాక్యములను వ్యాఖ్యానించి అవి ప్రశ్నార్థకమయ్యేలా చేయబడ్డాయి.

3. *1 కొరింథీయులకు 15:29 అర్థమేమిటి?* “ఇట్లు కానియెడల మృతుల కొరకై బాప్తిస్మము పొందు వారేమి చేతురు? మృతులే మాత్రము లేపబడనియెడల మృతుల కొరకు వారు బాప్తిస్మము పొందనేల?” ఈ వాక్య అర్థం నిమిత్తమై వ్యాఖ్యానకర్తలు విభేదించారు. అయితే విషయమై రెండు వ్యాఖ్యలను మనం చేయవచ్చు. (అ) పౌలు చెప్తున్న విషయంలో ప్రశ్నించేది ఏదీలేదు. మృతుల నిమిత్తం బాప్తిస్మం పొందువారు పునరుత్థానాన్ని నిరాకరిస్తే వారు అస్థిరులు. (ఆ) ఈ వాక్యం అర్థమేదైనా, ఇతరుల నిమిత్తం బాప్తిస్మం వలన – వారు బ్రదికియున్నా, మృతిచెందినా, వీరు రక్షింపబడరు. బాప్తిస్మం పొందాలా వద్దా అన్నది ప్రతి వ్యక్తి తనకు తనుగా నిర్ణయం తీసుకోవాలి (చూడండి అపొస్తలుల కార్యములు 2:36–40). “మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను” (హెబ్రీయులకు 9:27) అని క్రొత్త నిబంధన చెప్తుంది. అన్ని రుజువులను క్రోడీకరించిన తరువాత, 1 కొరింథీయులకు 15:29ను అర్థంచేసుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నించిన తరువాత, మనం యిలా చెప్పవచ్చు: “దాని అర్థమేంటో నాకు తెలియదు కాని, అది ఏ అర్థమియ్యడం లేదో అది నాకు తెలుసు.” దీన్నిబట్టి ఇతర స్పష్ట వాక్యాలను ఉపయోగించడం ద్వారా దాని అర్థాన్ని స్పష్టం చేయలేమేమోగాని, అందులోని తప్పుడు అర్థాన్ని మాత్రం త్రోసివేయగలము.

## ముగింపు

లేఖనాలను వ్యాఖ్యానించడంలో ఒక లక్ష్యమేమంటే, బైబిలు అంశాల విషయమై మనం ఏం నమ్ముతున్నామో గ్రహించడం. ఆ లక్ష్యాన్ని మనం ఎలా పూర్తి చేయగలం? ఈ పాఠంలో, అంతకు ముందు పాఠంలో చదివిన నాలుగు సూచనల ద్వారా సంపూర్తి చేయగలం!

1 ఒక అంశం విషయమై స్పష్టమైన అర్థం మరియు అన్వయింపు నిచ్చే వాక్యాలను చూడండి.

2 ఒక అంశం విషయమై వేదాంత భావములను చూడండి.

3 సంబంధిత వాక్య ఆధారములననుసరించి ఏదేని అంశం పై స్థిరాభిప్రాయమునకు రండి.

4 స్పష్ట వాక్యములనుపయోగించి కష్టతర వాక్యములను వ్యాఖ్యానించండి.

దైవిక జ్ఞానమును పొందుకునేందుకు ఈ నాలుగు విషయాలు మనకు ఉపకరిస్తాయి.

---

సూచనలు

[1]బైబిలు ఒక్క వేదాంతాన్ని గాకుండా అనేక "వేదాంతాలను" బోధిస్తుందని నమ్మేవారికి ఇది విరుద్ధంగా ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే, పౌలు, పేతురు, యోహానులు చెప్పినది విరుద్ధంగా ఉన్నాయంటారు. [2]D. R. Dungan ఈ పద్ధతిని తన పుస్తకంలో వివరిస్తున్నారు *Hermeneutics* (Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 82-105. [3]దీనికి పేరు పెట్టకముందే ప్రజలు ఈ విధానాన్ని అనుసరించేవారు. ఈ పదాన్ని ఉపయోగించినవారు కూడా "ఆగమన" విధానములో తర్కిస్తుంటారు. కొంతమంది దేన్ని ఉపయోగించినా తప్పుగా ఉపయోగించి, తప్పుడు అభిప్రాయాలకు వస్తుంటారు. [4]ఇది దీనిపై ఆధారపడింది. Robert Young, *Young's Analytical Concordance to the Bible* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d., 88). [5]యోహాను యొక్క బాప్తిస్మం గురించిన వాక్యములు (మార్కు 1:4 వంటివి) చేర్చలేదు. ఎందుకంటే అవి సంబంధము లేనివి. అప్పుడు ధర్మశాస్త్రమింకనూ అమలులో ఉంది. [6]మార్కులో చివరి భాగమైన 16:15, 16 భాగం మార్కు సువార్తలో ఆదిమంగా ఉందా లేదా అని కొందరు సందేహిస్తుంటారు. దీని విషయమై మంచివాటిని వాదన చేయబడుతుంది కాబట్టి ఇది చేర్చబడింది. దీన్ని తీసేసినా, బాప్తిస్మ విషయమై క్రొత్త నిబంధన బోధ మారదు. [7]అపొస్తలుల కార్యములు 8:37 తీసేయబడింది. ఎందుకంటే అది ఆదిమ వాక్యంలో కనబడదు. NASB దీన్ని బ్రాకట్లో ఉంచి వివరణనిస్తుంది. [8]Dungan 88. [9]"బాప్తిస్మము" అనే పదము ఈ వచనాలలో మరియు ఇతర వచనాలలో పాప క్షమాపణ నిమిత్తము విశ్వసులు పొందే ముంచడాన్ని సూచిస్తుంది.

---

## ఒక వాక్య అంశంపై స్థిరాభిప్రాయమునకు రావడానికి ఆగమన పద్ధతినుపయోగించడంలో 8 మెట్లు

1 అధ్యయనం చేస్తున్న అంశం గురించి చెప్పే వీలయినన్ని ఎక్కువ వాక్యభాగాలను చూడండి.

2 వీలయితే ప్రతి అంశమును పరిమితం చేయండి.

3 ఒక ముగింపునకు రావడానికి సంబంధిత వాక్యభాగములనే చూడండి.

4 ప్రతి వాక్యమును దాని నేపథ్యములో వ్యాఖ్యానించండి.

5 ఒక అంశమునకు సంబంధించిన వాక్య భాగములను వాటి నేపథ్యంలో వ్యాఖ్యానించిన తరువాత, వాటన్నిటిని క్రోడీకరించి, క్రమబద్ధ సిద్ధాంత రూపంలో తీసుకురండి.

6 ఏర్పడిన సిద్ధాంతమును పరీక్షించండి.

7 ఒకవేళ స్థిరాభిప్రాయం స్పష్టమైన వాక్య బోధనలకు వ్యతిరేక అర్థాన్ని ఇస్తున్నదా లేదా మరో కారణం చేత అంగీకారయోగ్యమైనదిగా ఎంచబడకున్నా, తిరిగి వెనక్కి వెళ్ళి సంబంధిత లేఖనాలను అధ్యయనం చేసి ఇతర సాధ్యాసాధ్యాలను చూడండి.

8 చివరికి ఏర్పడిన స్థిరాభిప్రాయం ఏ లేఖన బోధనలను విభేదించ యుంటే, అది ఇప్పుడున్న సాక్ష్యాలకు సరిపోలినదైతే, దాన్ని నమ్మి, అది దేవుని వద్దనుండి వచ్చిన బోధనగా బోధించండి.